క్లుప్తంగా

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అంబటి తరుణ్ రెడ్డి



బీబీనగర్ : బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని బట్టు గూడెం గ్రామానికి చెందిన అంబటి తరుణ్ రెడ్డి నియామకమయ్యారు. గురువారం ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడుతూ బీజేవైఎం బలోపేతా నికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ కిసాన్ మోర్చా మండల కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : బీజేపీ కిసాన్ మోర్చా మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్‌లు నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా ఆరెగూడెం గ్రామానికి చెందిన మునగాల అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుర్కంటి మోహన్‌రెడ్డి, పబ్బు కుమార్, ఆనగంటి వెంకటేష్, వాకిటి రమణారెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, బాతరాజు మహేష్, ప్రధానకార్యదర్శిగా నాతి సురేష్, కార్యదర్శులుగా పర్నె రాంచంద్రారెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, నీల సంజీవ, యాస అశోక్‌రెడ్డి, కందగట్ల జంగారెడ్డి, గోదుమగడ్డ అంజిరెడ్డి, కోశాధికారిగా రేఖ పాపయ్య, సభ్యులుగా బద్దం రాజు, తంగళ్ల వెంకటేశం, సుర్కంటి మోహన్ రెడ్డి, కడగంచి పాపయ్య, బొంగు అంజయ్య, పడమటి శివారెడ్డి ఎన్నికయ్యారు.

నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు కల్లెపల్లి కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల వెంకటేష్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుబాయ్ నర్సింగ్, ఆమంచి అంజయ్య పాల్గొన్నారు.

వైభవంగా గరుడ సేవ

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి గరుడ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ చార్యులు, గొడుగు చంద్రమౌళి, రంగా రామాగౌడ్, బెలిది రామచంద్రయ్యగుప్తా, గుల్లని మహేష్, బుడిద రమేష్, రంగా శ్రీనివాస్ గౌడ్, భూపతి శ్రీనివాసరావు, జమాలోద్దీన్, భాను ప్రకాష్, సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి

మోత్కూరు : ఈ నెల 6న నాగారం మండలంలోని ఆనంద గార్డెన్స్‌లో నిర్వహించనున్న నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మ ర్రి అనిల్, తి రుమలేష్, బత్తిని తిరుమల్లేష్, మాజీ సర్పంచ్ మొరిగాల వెంకన్న, సతీష్, నగేష్ పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర కాలనీలో ఎగమాటి రాంరెడ్డి–అరుణ దంపతులు నిర్మించిన పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షుడిగా సోలిపు రంచంద్రారెడ్డి, అధ్యక్షుడిగా ముప్పా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఆమనగంటి వెంకట్‌రెడ్డి, గుండా మల్లేషం, సహాయ కార్యదర్శిగా మెట్టు మంగేష్, కార్యవర్గ సభ్యులుగా మొగుళ్లపల్లి సోమయ్య, సోలిపురం శైలజ, మర్రి జయశ్రీ, ముప్పా తిరుమల్‌రెడ్డి, గుండా బాలాజీ, బుడ్డి వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పాత పాలకవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత, శాశ్వత ధర్మకర్త ఎగమాటి రామ్‌రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, బద్దం రామనర్సింహ రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, బుస్స శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, గనగాని నరసింహ, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావు, అర్చకులు రమణయ్య , పాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీటం, శంఖు చక్రాలు బహూకరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని వేంకటేశ్వర కాలనీలో గల శ్రీ పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయానికి గురువారం హైదరాబాద్‌కు చెందిన గుజ్జల కృష్ణారెడ్డి–జ్యోతి దంపతులు రూ.2.61 లక్షల విలువైన వెండి కిరీటం, శంఖు చక్రాలను బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు మరింత ‘సహకారం’

- రాజాపేటలో డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు
- అందుబాటులోకి వచ్చిన సేవలు
- వివిధ రకాల రుణాలు మంజూరు
- త్వరలో లాకర్, 24 గంటలు ఏటీఎం సౌకర్యం



రాజాపేటలో ఏర్పాటు చేసిన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

రాజాపేట : జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) సేవలు రైతులకు మరింత చేరువ కానున్నాయి. రాజాపేట మండల కేంద్రంలో మార్చి 20వ తేదీన డీసీసీబీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇతర బ్యాంకుల మాదిరిగా అన్ని రకాల సేవలు అందజేయడంతో పాటు డిపాజిట్‌పై అధిక శాతం వడ్డీ ఇస్తున్నారు. సేవింగ్, కరెంట్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల సేకరణ, ఆర్‌టీజీఎస్, నెఫ్ట్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సౌకర్యం, గోల్డ్‌లోన్, రిటైల్ లోన్, వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తున్నారు. రానున్న రోజుల్లో లాకర్ సదుపాయం, 24గంటల ఏటీఎం సౌకర్యం అందుబాటులోకి రానుంది. డీసీసీబీ బ్రాంచ్‌లో మండల రైతులు, ప్రజలు సేవింగ్, కరెంట్ ఖాతాలు తెరుస్తున్నారు. ఇప్పటివరకు రూ.23 లక్షల డిపాజిట్లను సేకరించారు.

సేవలు ఇలా..

రైతులకు దీర్ఘకాలిక రుణాలతోపాటు విద్యా రుణాలను అందిచనున్నారు. దీర్ఘకాలిక రుణాల్లో ట్రాక్టర్, టూ వీలర్, వరికోత యంత్రం, కోళ్ల పెంపకం, డెయిరీ, ఫిష్, సెరికల్చర్, పాలీ హౌజ్, పందిరి సాగు, ప్రభుత్వ, వ్యాపార రుణాలు, గృహమార్టగేజ్, వెయికిల్ లోన్, స్వయం సహాయక రుణాల కోసం రూ.9 లక్షల నుంచి రూ.35లక్షల వరకు రుణాలు అందించనున్నారు.విద్యారుణంలో భాగంగా తరి పొలం ఎకరానికి రూ. 5 లక్షల చొప్పున రూ.35 లక్షల వరకు ఇవ్వనున్నారు. బంగారంపై తులానికి రూ.46000, గ్రాముకు రూ.4600, ధన సమృద్ధి 333 రోజులు డిపాజిట్‌పై రూ.75.75 శాతం, ధన వార్షిక 111 రోజుల డిపాజిట్‌పై రూ.6.5 శాతం చెల్లిస్తున్నారు. సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 శాతం ఇస్తున్నారు.రూ. 10 లక్షల నుంచి రూ.20లక్షల డిపాజిట్‌లపై రూ.0.20 నుంచి 0.50 శాతాన్ని అదనంగా అందిస్తున్నారు.

సేవలను మరింత విస్తృతం చేస్తాం

ఎన్నికల కోడ్ దృష్ట్యా తాత్కాలికంగా బ్యాంకు సేవలను ప్రారంభించాం. రానున్న రోజుల్లో పక్కా భవనంలోకి బ్యాంకును తరలించాకా సేవలను విస్తృతం చేస్తాం. ఖాతాదారుల కోసం లాకర్, 24 గంటల ఏటీఎం సౌకర్యం కల్పిస్తాం.

–షరీఫ్, డీసీసీబీ మేనేజర్, రాజాపేట

యోగా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషిచేస్తా

- బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్



యాదగిరిగుట్ట : ప్రచారం నిర్వహిస్తున్న బూర నర్సయ్య గౌడ్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో యోగా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషిచేస్తానని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే యాదగిరిగుట్ట, భువనగిరి ప్రాంతాలను కలిపి ట్విన్ సిటీలుగా మారుస్తానన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్, మెట్రో సర్వీసులను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయాలను వ్యాపారాలుగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. . రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను తీసుకొచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరిలో కాషాయం జెండా ఎగురుతుందన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్ దంపతులతో సమావేశమై తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శులు ఆకుల చంద్రమౌళి, జెల్లా భానుచందర్, ఉపాధ్యాక్షులు బందారపు మల్లేష్, చిత్తర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి



చౌటుప్పల్ : మాట్లాడుతున్న ఆర్డీఓ శేఖర్ రెడ్డి

చౌటుప్పల్ : ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిం చాలని ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక అన్నామెమోరియల్ స్కూల్‌లో గురువారం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓపీఓ(అదర్ పోలింగ్ ఆఫీసర్స్)లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ఆర్ఐ సుధాకర్‌రావు, శ్రీహరిఅయ్యంగార్, నరేందర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ ఆఫీసర్ల బాధ్యతే కీలకం

అడ్డగూడూరు : ఎన్నికల నిర్వహణలో పోలింగ్ ఆఫీసర్ల బాధ్యతే కీలకమని ఎన్నికల శిక్షణ పరిశీలకులు, మండల విద్యాధికారి వి. శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి ఓపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనాయణ , పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



భువనగిరి రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న వల్దాస్ రాజ్ కాలభైరవ



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న మేకల చొక్కారెడ్డి

భువనగిరి రూరల్ : రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వల్దాస్ రాజ్ కాలభైరవ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 5న జిల్లా కేంద్రంలో జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పడమటి మాణిక్యం రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, ప్రభాకర్, బాస్కర్, శెట్టి వంశి, కాటన్ కిషోర్, నాగేశ్ పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతులు తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జలాల్‌పురం గ్రామంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భువనగిరిలోని రైతు బజార్‌వద్ద చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, ప్రధానకార్యదర్శి బైరు వెంకటేశ్ గౌడ్, కిసాన్‌మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొక్క భగవంత్‌రెడ్డి, పాలకూర్ల నవీన్ పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానీషాగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో జరిగిన కిసాన్‌మోర్చా పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రైతు సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్నాటి ధనుంజయ్య, బత్తుల జంగయ్య, గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, దాసోజు భిక్షమాచారి, పాలకూర్ల జంగయ్య, అమరేందర్‌రెడ్డి, కట్ట కృష్ణ, శ్రీధర్, ఊదరి రంగయ్య, గణేష్, మొగులయ్య, వెంకటేశం, రామకృష్ణ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శ నకిరేకంటి మొగులయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ , సత్తయ్య, ఏలే చంద్రశేఖర్ ,లోడ లింగస్వామి,కందుల తానేష , వెంకటేష్ , దయాకర్, సంతోష్, మంద నరసింహ ,అప్పిశెట్టి సంతోష్, రామచంద్రం ,మందాడి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

రైతు సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

ఆలేరురూరల్ : రైతు సత్యాగ్రమ దీక్షను విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు నంద గంగేష్, పూజారి కుమార్, జిల్లా నాయకులు తునికి దశరథ, ఐడియా శ్రీను, కృష్ణ, రాజు, సురేష్, మహేష్, సదానందం, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

భువనగిరి రూరల్ : నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వీరవెల్లి గ్రామంలో శుక్రవారం తాగు నీటి సరఫరా, వనరుల సదుపాయంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు సతీష్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, స్కూల్ చైర్మన్ శాంతిరాణి పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా

గుండాల : మండలంలోని పాచిల్ల గ్రామంలో జరిగిన లారీ ప్రమాదంలో గాయపడిన ఎలగందుల సైదులు కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబ సభ్యులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఎస్ఐ యాకన్న కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.



పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

కరపత్రం ఆవిష్కరణ

గుండాల : ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని ధర్మ టీచర్స్ యూనియన్ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ ఎర్ర సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో కన్వీనర్లు డప్పు భిక్షమయ్య, సీఎల్‌పీ యాదగిరి, శ్రీనివాసులు, పరశురాములు, నాగార్జున, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, ఉషశ్రీ, రాజ్‌కుమార్‌పాలపాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో రంజాన్ వేడుకలు



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భువనగిరి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్‌లో గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులకు రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రంజాన్‌ను ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మార్కెట్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, సహకార బ్యాంకు మేనేజర్ రజిత, సింగిల్‌విండో సెక్రటరీ ఎరుకల రమేష్, సిబ్బంది ఎల్లయ్య, రాములు, బాబూరావు, వినోద్, మహిపాల్ పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

భూదాన్‌పోచంపల్లి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయాధికారి ఏజాజ్ అలీఖాన్, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ సద్దుపల్లి బాల్‌రెడ్డి, ఏఈఓ సోని, శ్రీధర్‌రెడ్డి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఇబ్రహీం పట్నం అంజయ్య, కుక్క భిక్షపతి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

ఆలేరురూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీప్తి అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మవికస్ సంస్థ డైరెక్టర్ వస్పరి స్వామి, సిద్దులు, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐకేపీ సీసీలు నర్సింహ, నర్సిరెడ్డి, వీవీకేలు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య కోరారు. మండలంలోని సదర్శాపురం, దాచారం, పాటిమట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్‌కుమార్, సెర్ప్ సీసీ మల్లెబోయిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

మోటకొండూర్: ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తహసీల్దార్ శాంతిలాల్ అన్నారు. గురువారం మండలంలోని మేడికుంటపల్లి, దిలావర్‌పూర్, ఇక్కుర్తి, చామాపూర్, కొండాపూర్, కదిరేణిగూడెం, కాటేపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఇందిర, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏఓ సుజాత, సత్యనారాయణ, మల్లేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లి, మొరిపిరాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎంపీడీఓ ఎండీ నిరంజన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పక్కీరయ్య, సీసీలు లోడి భాస్కర్, వెంకటేశ్వర్లు, ఏఈఓ మనీషా, అంబోజు శేఖర్, సోలిపురం దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అంబాల, నూనెగూడెం, కొమ్మాయిపల్లి, బండకొత్తపల్లి, వెల్మజాల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ దేవిక, ఏపీఎం అంజయ్య, ఏఆర్ఐ నరేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, పి.సి.శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు క్రాంతి, శ్వేత, సీసీలు కొమురయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

వలిగొండ : రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని సంగం, గోకారం, వర్కట్‌పల్లి, జాలుకాల్వ, నెమిలకాల్వ, బూర్జగడ్డ, నాగారం, లోతుకుంట, లింగరాజుపల్లి, అక్కంపల్లి, నాతాళ్లగూడెం, మాందాపురం, రెడ్లరేపాక, వెల్వర్తి,ఎం తుర్కపెల్లి, నరసాయగూడెం, వేములకొండ, నరసాపురం, దుప్పల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, ఏపీఎం ఝాన్సీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



ఆత్మకూరు(ఎం) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ నిరంజన్



మోత్కూరు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మండల ప్రత్యేకాధికారి యాదయ్య

గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

అడ్డగూడూరు : గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మిల్లర్లు తేమ, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వ్యసాయ అధికారులు మిల్లర్లతో మాట్లాడి రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి ఎంపీటీసీ పాశం యాదమ్మ , జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, ఎంపీడీఓ శకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, మండల కో ఆప్షన్ మెంబర్ ఆంధోని, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

మోత్కూరు : బూత్ కమిటీలను బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ బూత్ కమిటీల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి బూత్‌కు 350 ఓట్లు వచ్చేట్లుగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు దొంతి నర్సింహ రెడ్డి, గౌరు శ్రీనివాస్, లింగాల శ్యాంసుందర్‌రెడ్డి, పెసర తిరుపతిరెడ్డి, పట్టణ నాయకులు చేకూరి మల్లేష్, మరాటి అంజయ్య, జినుకల దశరథ, ఎడ్ల రాము, అన్నెపు సత్యనారాయణ, నిలిగొండ మత్స్యగిరి, బత్తుల యాదగిరి, చంద్రమౌళి, మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

ఈ నెల 6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖరరెడ్డి అన్నారు. గురువారం మోత్కూరు మండలంలోని పాడిచేడు గ్రామంలో బీజేపీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల ఇన్‌చార్జ్ గౌరు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ధీటి సందీప్, నాయకులు గూడ మధుసూదన్, కిసాన్ మోర్చా నాయకులు పెసరు తిరుమల్‌రెడ్డి, బండారు సత్యనారాయణ, నర్సింగ్, రాదారపు మల్లేష్, కొంపెల్లి గణేష్, అజయ్, మత్స్యగిరి, వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో గల సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కూర భద్రినాథ్, ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటినుంచి బ్రహ్మోత్సవాలు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 5న గణపతి, నవగ్రహ, వాస్తుపూజ, మండపారాధన, ధ్వజారోహణం, బలిహరణ, సాయంత్రం ముత్యాలమ్మతల్లికి బోనం సమర్పణ.. తెల్లవారు జామున అగ్నిగుండాలు, 6న కల్యాణ మహోత్సవం, 7న పార్వతీదేవి అమ్మవారికి అభిషేకాలు, పట్టువస్త్రాలతో అలంకరణ, 8న రథోత్సవం, దోపోత్సవం 9న పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ వనం సత్తయ్య తెలిపారు.

అదుపుతప్పి టిప్పర్ బోల్తా

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి దగ్గర గురువారం మధ్యాహ్నం అదుపుతప్పి టిప్పర్ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక చెరువు కట్ట కింద ఓ రైతు తన వరి చేను కోయడానికి హార్వెస్టర్ వాహనం వెళ్లడానికి మొరం పోయిస్తుండగా టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. టిప్పర్ డ్రైవర్ గొలుసుల ఐలయ్య ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు.

పీఎన్‌ఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కందుల హన్మంత్



కందుల హన్మంత్

రామన్నపేట : ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా రామన్నపేటకు చెందిన కందుల హన్మంత్ నియమించినట్లు ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేముల ఆనంద్, కట్ట నర్సింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ఆత్మకూరు(ఎం): పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని గురువారం సాయంత్రం ఆత్మకూరు(ఎం)మండలంలోని పల్లెపహాడ్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. వివరాలు.. భువనగిరి మండలం పచ్చర్లబొట్టుతండాకు చెందిన గుగులోతు సాగర్ మహేంద్ర ఫోర్‌వీలర్ వాహనంలో ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపహాడ్ నుంచి నాలుగు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ దొమ్మేటి నాగరాజు తెలిపారు. పట్టుకున్న బియ్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడిగా సిద్దగోని పరమేశ్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్దగోని పరమేశ్, ప్రధానకార్యదర్శిగా గంగాదేవి సాయినాథ్, ఉపాధ్యక్షులుగా అజయ్, నందు, సహాయకార్యదర్శులుగా దుర్గ ప్రసాద్, విఘ్నేష్, వికాస్, కమిటీసభ్యులుగా మనోహర్, నరేశ్, హరీష్, అరవింద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ నాయకులు ఉన్నారు.